రాగం : పాడిరాగం
తాళం :

రచన : అన్నమయ్య
సంగీతం :
గానం :

# 161. చక్కని తల్లికి

ప॥ చక్కని తల్లికి చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా

తన చక్కెరమోవికి చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా

తన చక్కెరమోవికి చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా

చ॥1 కులికెడి మురిపెపు కుమ్మరింపు తన

సళుపు చూపులకు చాంగు భళా

కులికెడి మురిపెపు కుమ్మరింపు తన

సళుపు చూపులకు చాంగు భళా

పలుకుల సొలపుల పతితో కసరెడి

చలముల అలుకకు చాంగు భళా

పలుకుల సొలపుల పతితో కసరెడి

చలముల అలుకకు చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా
తన చక్కెరమోవికి చాంగు భళా
చక్కని తల్లికి చాంగు భళా

చ॥2 కిన్నెరతో పతి కెలన నిలుచు తన
చన్ను మెరుగులకు చాంగు భళా
కిన్నెరతో పతి కెలన నిలుచు తన
చన్ను మెరుగులకు చాంగు భళా
ఉన్నతి పతిపై నొరగి నిలుచు తన
సన్నపు నడిమికి చాంగు భళా
ఉన్నతి పతిపై నొరగి నిలుచు తన
సన్నపు నడిమికి చాంగు భళా
చక్కని తల్లికి చాంగు భళా
తన చక్కెరమోవికి చాంగు భళా
చక్కని తల్లికి చాంగు భళా

చ॥3 జందెపు ముత్యపు సరుల హారముల

చందన గంధికి చాంగు భళా

జందెపు ముత్యపు సరుల హారముల

చందన గంధికి చాంగు భళా

విందై వేంకట విభు పెనచిన తన

సంది దండలకు చాంగు భళా

విందై వేంకట విభు పెనచిన తన

సంది దండలకు చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా

తన చక్కెరమోవికి చాంగు భళా

చక్కని తల్లికి చాంగు భళా